# పెళ్ళిరోజు

సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికిరాగానే డ్రెస్ మార్చుకొని రిలాక్స్‌గా కుర్చీలో కూర్చుని టి.వి ఆన్ చేశాడు సత్యమూర్తి. సౌజన్య కాఫీ కప్పుతో పాటు బూందీ, లడ్డూ ప్లేటులో పెట్టుకొని తెచ్చింది.

అబ్బో ఈరోజు స్పెషల్ ఏమిటీ అంటూ తినటం మొదలుపెట్టాడు. స్పెషల్ మనింట్లోగాదులెండి. మన కింది వాటాలో వాళ్ళది ఈరోజు మ్యారేజ్ డే అట. వాళ్ళ అమ్మాయి వచ్చి ఇచ్చి వెళ్ళింది. ఎంచక్కా రాత్రికి పిల్లల్ని తీసుకొని హోటల్‌లో డిన్నర్‌కి వెళ్తారుట. వాళ్ళ పెళ్ళయి పదిహేనేళ్ళయినా సరదాగా పెళ్ళిరోజు చేసుకొంటు న్నారు. మనమూ ఉన్నాం ఎందుకూ. ఒక ముద్దు ముచ్చటా లేదు. మన పెళ్ళయి ఐదేళ్ళు కూడా కాలేదు. మనం ఏనాడైనా ఇలా చేసుకొన్నామా! దేనికైనా పెట్టి పుట్టాలి. నాకా అదృష్టంలో ఈ జన్మలో లేదులెండి.

ఇపుడేమైందని అంత బాధపడతావు. మొదటి సంవత్సరం బాబు పురిటికి వెళ్ళావు. రెండో సంవత్సరం ఇంటినిండా బంధువులు. రెండోసారి పాప. ఇద్దరు పిల్లలతో సతమతమైపోయావు. బాధ్యతలు పెరిగాక మనం పెళ్ళిరోజుగూడా మరచిపోయాం.

వచ్చే సంవత్సరం మన పెళ్ళిరోజు ఘనంగా సెలబ్రేట్ చేసుకోవాలి. ఇప్పటినుంచే గుర్తుపెట్టుకోండి.

అలాగే శ్రీమతి గారు చెబితే కాదంటానా. నేను మరచిపోయినా నువ్వు మాత్రం ఊరుకొంటావా. ఒకవేళ నేను మరిచిపోతే వారం రోజులు పస్తులుంచుతావు!

చాల్లెండి సంబరం. ప్రతి విషయంలోనూ పడగ్గదే మీకు గుర్తుకొస్తుంది. ఓసి పిచ్చి మొహమా ఆ తియ్యటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొంటుంటే హుషారు పెరుగు తుంది. పగలంతా కష్టపడిన శ్రమ రాత్రికాగానే మరచి పోతాం. భార్య ఒడిలో సేదదీరిన భర్తను లాలించి బుజ్జ గించి సుఖపెడుతుంది. ఆమె సాన్నిధ్యంలో పడిన శ్రమంతా మరచిపోవచ్చు.

భర్తలోని ప్రేమానురాగాలకి మురిసిపోయింది సౌజన్య.

క్యాలండర్‌లో తారీఖులతోపాటు నెలలూ మారి పోయినాయి. సౌజన్య ఎదురుచూసిన పెళ్ళిరోజు రానే వచ్చింది. అప్పటికపుడు చెప్పి భర్తను ఉక్కిరి బిక్కిరి చేయాలనుకొంది. పిల్లలిద్దరూ ఇంకా నిద్రలేవలేదు. తను మాత్రం తొందరగా లేచి తలంటుస్నానం చేసి పూజ ముగించుకొని వచ్చింది.

ఎదురుగా కాఫీ కప్పుతో నిలబడిన భార్యను చూసి ఆశ్చర్యపోయాడు సత్యమూర్తి. ఈరోజు ఏదైనా నోము నోస్తున్నావా అడిగాడు. ఇవాళ మన పెళ్ళిరోజు మరచి పోయారా. త్వరగా లేచి స్నానం చేసి రండి గుడికి వెళ్ళాలి. ఆ తర్వాత చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి.

గుడికి సాయంత్రం వెళ్ళాలి ఉదయం ఎందుకూ!

సాయంత్రం వేరే ప్రోగ్రాం ఉంది. సినిమాకి వెళ్ళాలి. అటునుంచి అటే హోటల్లో డిన్నర్ చేయాలి. మధ్యాహ్నం షాపింగ్‌కి వెళ్ళాలి. చీరకొనాలి. ఈ పనులన్నీ ఎపుడు చేస్తారు. ఈరోజు ఆఫీసుకు సెలవుపెట్టండి.

అమ్మో! సెలవంటే గుర్తుకొచ్చింది. నెలాఖరు ఆడి టింగ్‌కి ఎవరో వస్తున్నారు. రోజూకన్నా ముందే వెళ్ళాలి

**తాటికోల పద్మావతి**

ఆ విషయమే మరచిపోయాను అంటూ బాధగా ముఖం పెట్టాడు.

ఇవన్నీ ఈరోజు కుదరవు. ఈరోజంతా మీరు నేను చెప్పినట్లు వినాల్సిందే. ఆఫీసుకు సెలవుపెట్టండి.

''ఎట్టి పరిస్థితుల్లోను సెలవు పెట్టడం కుదరదు. సాయంత్రం త్వరగా వస్తాను అప్పుడు వెళదాంలే బజారుకి'' అన్నాడు.

''మీకు నేను ముందే చెప్పాను. ఈసారి మన పెళ్ళి రోజు ఘనంగా చేసుకోవాలని, బొబ్బట్లు, పులిహోర చేస్తాను. ఇంటి వాళ్ళకి, పక్కవాళ్ళకి అందరికీ ఇవ్వాలి. షాపింగ్‌కి మీరు రాకపోతే డబ్బులివ్వండి నేను వెళ్ళి తెచ్చుకొంటాను. సాయంత్రం సినిమాకి ముందే టికెట్లు బుక్ చేయండి. ఆ ఫిక్చర్ విడుదలై రెండు రోజులైంది. టిక్కెట్ల రేట్లు పెంచారుట. డబ్బులు ఎక్కువ ఖర్చవు తాయని తీసుకోవడం మానకండి. ఎప్పుడో ఒకసారి వెళతాం. బాల్కనీకి తీసుకొండి''

సౌజన్య తన ధోరణిలో తను చెప్పుకొంటూ పోతూనే ఉంది. సత్యమూర్తి త్వరగా స్నానం ముగించి డ్రెస్ చేసుకొని రెడీ అయినాడు. భార్యా పిల్లలతో కలిసి గుడికి బయలుదేరాడు.

అర్చన చేయడం ఆలస్యం అవుతున్నది. నిమిషాని కోసారి వాచీ చూస్తున్నాడు. "రోజూ ఉండే హడావిడిగే. ఈ ఒక్కరోజన్నా ప్రశాంత ఉండరా" అంది సౌజన్య.

"నామాట నువ్వు లెక్కచేయవు. నా పై అధికారి మాట నేను వినాలి గదా. అసలే ప్రచండ శాసనుడు. లెక్కలు సరిగా చూపకపోతే నిప్పులు చెరుగుతాడు. ఈలోగా పూజ పూర్తి చేసి పూజారి హారతి ఇచ్చాడు. పది రూపాయలనోటు పళ్ళెంలో వేసి హారతి కళ్ళకద్దుకొన్నాడు.

ఇంటికి వచ్చాక వెంటనే ఆఫీసుకు బయలుదేరాడు. ఇంకొక్క క్షణం ఆలస్యం అయితే సౌజన్య వెళ్ళనివ్వదు. చీర కొనుక్కోవడానికి డబ్బులు ఇవ్వకుండానే మెల్లగా జారుకొన్నాడు.

పక్కనావిడ సహాయంతో సౌజన్య పులిహోర, బొబ్బట్లు తయారుచేసింది. మధ్యాహ్నం రెండయినా, మూడయినా సత్యమూర్తి ఇంటికి రాలేదు.

ఏం మనిషో ఏమో, మరీ మరీ చెప్పాను. త్వరగా రమ్మని ఎదురుచూసి చూసి విసుగుపుడుతున్నది. అప్పటికే చుట్టుపక్కల వాళ్ళందరితో ఇవాళ తన పెళ్ళిరోజని పదిసార్లు చెప్పింది.

ఆఫీసులో తలపట్టుక్కూర్చున్నాడు సత్యమూర్తి. ఇంటికి వెళ్ళాలంటే భయం. అసలే నెలాఖరు. జేబులో పైసా లేదు. చీరకి డబ్బులు ఎక్కడి నుంచి తేవాలి. సాయంత్రం సినిమాకి, ఆటోలకి, డిన్నర్‌కి ఐదు వందలైనా కావాలి. చీరకి ఐదువందలు, మొత్తం వెయ్యి రూపాయలు. ఎక్కడినుంచి తేవాఇ. ఇప్పటికే చాలా అప్పులు చేశాడు. మళ్ళీ కొత్తగా అప్పంటే ఎవరిస్తారు. నెల తిరిగేసరికి వడ్డీలు కట్టాలి, వాళ్ళని వీళ్ళని చసి కొత్తగా పెళ్ళిరోజంటూ మొదలుపెట్టింది. ఈ వెయ్యి రూపాయలుంటే నెలకి సరిపడా సరుకులొస్తాయి. లేనిపోని ఆడంబరాలకుపోయి అప్పులు చేయడం తప్ప మిగిలేది లేదు. సౌజన్య తను అనుకొన్నది నెరవేరకపోతే రాద్ధాంతం చేస్తుంది. ఈ గండం నుంచి బయటపడే మార్గం ఎలా.

కిందటి సంవత్సరం వరలక్ష్మి వ్రతానికి బంగారం ధర తగ్గిందని నల్లపూసల గొలుసు చేయించమని గోల పెట్టింది. వచ్చే సంవత్సరానికి వాయిదా వేశాను. చిన్న చిన్న కోరికలు కూడా తీర్చలేకపోతే బాధపడుతుంది. కాసేపు ఆలోచించాడు.

భోజనానికి త్వరగా రమ్మంటూ అప్పటికే రెండుసార్లు ఫోన్ చేసింది. టైము మూడున్నర, భారంగా అడుగులు వేసుకొంటూ బయలుదేరాడు సత్యమూర్తి.

చేసిన బొబ్బట్లు పులిహోర ముందు పెట్టుకొని ఎదురు చూస్తున్నది సౌజన్య. భర్త ఇంకా ఇంటికి రాలేదని పీకల దాకా కోపం ఉంది. ఐదేళ్ళ తరువాత మొదటిసారి పెళ్ళిరోజు సరదాగా చేసుకోవాలని ఎంతో ఆశపడింది. అరువు తెచ్చుకొన్న చీర బరువుగా అనిపించసాగింది. పక్కింటావిడకి తెలిసిన షాపులో చీరలు బాగుంటాయంటే వెళ్ళింది. చూడగానే నచ్చిందని తీసుకుంది. చీరంతా అద్దాలతో చెమ్కీలతో తళతళ మెరుస్తున్నది. చీర ఖరీదైనా నచ్చిందని తీసుకొంది. రెండుమూడు సార్లు ఇన్‌స్టాల్‌మెంటుమీద చెల్లించవచ్చు.

సత్యమూర్తికి ఆ కలర్ ప్రాణం. ఆలస్యం అయిన కొద్దీ మనసులో బాధ కోపం. నూరు ఆరైనా ఆరు నూర

## లచ్చమ్మ రానందట!

**ల**చ్చమ్మ రానందట
బుచ్చగానింటికి
నే లుచ్చనా...?
బచ్చనా...!?
అని...
లడ్డాయికెళితే
నీ జోలెలో
నను దాయవు
జొనుపుతావు
ఊక దోసిటిని
నీవుండేది
ఊరుబయట
గుడిసె వేస్తావు గుండ్రంగా
గుర్రుకొడతావు ఆనందంగా
ఈరోజు ఈ చోట
రేపు మరోచోట
చోటు లేదు
నీచోట, అందుకే కాబోలు...

-మల్లెపాక సాంబయ్య

యినా సరే సాయంత్రం సినిమాకి వెళ్ళాలి. హోటల్‌లో డిన్నర్ చేయాలి. లేదంటే తన ఫ్రెండ్స్ ముందు పరువు పోతుంది. ఇంకా మీవారు రాలేదా అంటూ వచ్చింది పంకజాక్షి.

## ఎలా వర్ణించను

**ఓ...** చెలీ
నా పక్కనుంచి నీవు అలవోకగా
నడచి వెళ్తుంటే
మండుటెండలో కుండపోతగా
గులాబీ రేకుల వాన
కురుస్తున్నట్లనిపిస్తుంది
నీ పాద స్పర్శతో పులకించిన పచ్చిక
తన జన్మ తరించినట్లు మురిసిపోతోంది
ఎర్రటి పెదవులపై పగిలిన పత్తికాయలాంటి
నీ చిరునవ్వులు చూస్తుంటే
వెన్నెల జలపాతంలో
ఈదినంత హాయిగా ఉంటుంది
నీ ఆనవాళ్ళను కనుగొన్న నెమళ్ళు
అనుభూతుల పురులు విప్పగా
ఆనందంతో నాట్యం చేస్తాయి
నీ కళ్ళల్లో వెలిగే అనురాగ దీపాలు
దిక్కులన్నింటికి వలపు వెలుగులు పంచి
విశ్వమంతా ప్రేమమయం చేస్తాయి
నీ జ్ఞాపకాల ధారలు నన్ను తడిపేస్తున్నపుడు
అంబర వీధుల్లో తోడుకోసం వెదికే
స్కైలార్క్ పక్షిలా
నీ పాదాల ముందు వాలిపోతాను!
నీ తనువు సోకి
పులకించే గాలికెరటాలు
మమతల ఉపనిషత్తుల
సారాంశాన్ని బోధిస్తున్నాయి
నీపై నాకున్న అవ్యాజమైన ప్రేమను
ఎలా వర్ణించను!

**-గోపాలుని వెంకటేశ్వర్లు**

ఈ మగవాళ్ళంతా అంతే. ఆఫీసుకు వెళ్ళారంటే ఓ పట్టాన ఇంటికి రారు. బయట రాజకీయాలే చేస్తారో, రాచకార్యాలే వెలగబెడతారో, ఎంతసేపని ఎదురు చూస్తావు. ఏంపని బడిందో ఏమో. నువ్వన్నా ఎంగిలి ఎడు. పెళ్ళిరోజు ఇద్దరూ కలిసి భోజనం చేయాలని నీకు మాత్రం సరదా ఉండదా ఏమిటి? నువ్వు కాబట్టి ఊరు కొన్నావు అసలు నేనైతే ఇంట్లోంచి వెళ్ళనిచ్చేదాన్ని కాను. భర్తని కొంగు ముడివేసుకోవడం చేతకావాలి. అది అందరికీ సాధ్యం అవుతుందా.

అగ్నికి ఆజ్యం పోసినట్లు కామాక్షి మాటలు వినేకొద్దీ మనసుని దహించివేస్తున్నాయి. అప్పుడే సత్యమూర్తి గేటు తీసుకొని రావడంచూసి నేనొస్తానే అమ్మాయి, మీ ఆయన వస్తున్నాడు. మీ ఇద్దరి మధ్య నేనెందుకు పానకంలో పుడకలాగా అంటూ నిప్పురగిలించి వెళ్ళింది.

అప్పటివరకూ కుర్చీలో కూర్చున్న సౌజన్య చివాలున లేచివెళ్ళి చిన్నపిల్ల ఏడుస్తున్నా పట్టించుకోకుండా గదిలోకెళ్ళి మంచంమీద పడుకొంది.

సత్యమూర్తి లోపలికి వస్తూనే ఏడుస్తున్న పాపను ఎత్తుకొని సముదాయించాడు. ''సౌజీ, ఎక్కడున్నావు. పాప ఆవిధంగా గుక్కపట్టి ఏడుస్తుంటే వినిపించడం లేదా'' అంటూ లోపలికి వెళ్ళాడు.

ఎటువంటి సమాధానం రాలేదు. గదిలో చూశాడు. సత్యభామలా అలిగి పడుకొంది సౌజీ.

పాపని పక్కలో పడుకోబెట్టి మరో పక్క తను కూర్చున్నాడు. ఇదంతా అలకేనా! ఎంత తొందరగా రావాలనుకొంటే అంత ఆలస్యం అయింది. ఆఫీసు వర్క్ పూర్తయ్యేసరికి ఈ టైమైంది. నాకు మాత్రం నీతో సరదాగా గడపాలని వుండదా ఏమిటి? ఆఫీసులో ఉన్నానన్నమాటేగాని ధ్యాసంతా నీమీదనే తెలుసా! ఇవిగో రెండు వేలు. ఏం చేసుకొంటావో నీ ఇష్టం. పది రూపాయల వడ్డీకి తెచ్చాను. ఒకనెలలోపు ఇచ్చేయాలిట. త్వరగా రెడీ అవు బయటికెళదాం.

రెండువేలు చూడగానే కోపం కాస్తా పటాపంచలై పోయింది. పాపను సముదాయించి భోజనానికి రమ్మంటూ ఇద్దరికీ వడ్డించింది.

బొబ్బట్లు చాలా బాగా కుదిరాయి. పులిహోరలో ఇంగువ వాసన ఘుమఘుమలాడిపోతున్నది. అంటూ మరి కొంచెం వేయించుకున్నాడు.

షాపుకి వెళదాం బయలుదేరమన్నాడు. మీకంత శ్రమ అక్కరలేదు లెండి నేనే తెచ్చుకొన్నాను. ఇన్‌స్టాల్‌మెంటు మీద. చీర ఎలా ఉందంటూ చూపించింది.

చీరంతా చెమ్కీలతో ధగధగ మెరిసిపోతున్నది. ధర ఎక్కువే ఉంటుందనుకొన్నాడు.

ఏమిటలా చూస్తున్నారు. ఖరీదు పదిహేను వందలు. నెలకి ఐదు వందల చొప్పున మూడుసార్లు కట్టవచ్చు.

అంత ఖరీదు పెట్టి ఎందుకు, కొంచెం తక్కువలో తీసుకోకపోయినావా! ఆ డబ్బుంటే మరో ఖర్చుకొస్తుం దన్నాడు.

మీరెపుడూ ఇంతే. ఖరీదు గురించి ఆలోచిస్తారుగాని, నా మనసుకు నచ్చింది తీసుకొన్నాననుకోరు. చీరకొను క్కుంటేనే ఇంత బాధపడుతున్నారు. బంగారం కొన మంటే కొంటారా. మీ సంగతి తెలిసే నేను అడగలేదు. మీకంత బాధగావుంటే చెప్పండి, కట్టుకోవడం మానే స్తాను. తిరిగి ఇచ్చేస్తానంటూ మూతి ముడుచుకొంది, నిమిషాలమీద కోపం అలక.

ఎందుకొచ్చిన గొడవ నానా రాద్ధాంతం చేస్తుంది. నాలుగు రోజులదాకా మనశ్శాంతి ఉండదు. ఇదంతా తన దురదృష్టం అంటూ సరిపెట్టుకొన్నాడు.

''చీర చాలా బాగుంది. మార్చటందేనికి. కట్టుకో. ఊరికే అన్నాను. నిన్ను సుఖపెట్టాలని నాకుమాత్రం ఉండదా! వచ్చిన దాంట్లో సర్దుకుపోవాలని అనుకొం టాను. మనకి ఇద్దరు పిల్లలున్నారు. రేపు వాళ్ళ భవిష్యత్తు గురించి ఆలోచించాలి గదా! నీ సరదా నేనెందుకు కాదనాలి. త్వరగా రెడీ అవు. సినిమాకి టిక్కెట్లు అందటం కష్టం'' అన్నాడు.

ఏమనుకొందో ఏమో! మారు మాట్లాడకుండా స్నానంచేసి కొత్తచీర కట్టుకొని తయారైంది. పిల్లల్ని కూడా రెడీ చేసింది. ఇద్దరూ చెరొకరిని పట్టుకొని ఇంటికి తాళం వేసి బయలుదేరారు.

ఆటో థియేటర్ ముందు ఆగింది. అప్పటికే హౌస్ ఫుల్ బోర్డుపెట్టారు. ఇప్పుడేం చేద్దాం అనుకొంటూ వేరే థియేటర్‌కి వెళ్ళారు. ఆ పిక్చర్ రిలీజై చాలా రోజులైంది. జనం అంతగా లేరు.

ఇంటర్‌వెల్ నుంచి పాప ఒకటే ఏడుపు మొదలు పెట్టింది. సినిమా అయిపోయే వరకూ చికాగ్గా విసిగిం చింది. ఎందుకేడుస్తున్నదో అర్థంకాలేదు. ఎంత సము దాయించినా ఆపలేదు. సత్యమూర్తి పాపను ఎత్తుకొని బయటికొచ్చాడు. చాక్లెట్లు కొనిపించినా ఏడుపు ఆగడం లేదు. హాల్లోకి వెళ్ళగానే పెద్దగా ఏడవడం మొదలుపెడు తున్నది. ఆ సౌండ్ మ్యూజిక్‌కి భయంవల్లనో ఏమో ఒకటి రెండుసార్లు పక్కవాళ్ళు సత్యమూర్తి వంక చూశారు.

పాప ఏడ్వటంవల్ల వాళ్ళకి ఇబ్బంది కలిగినట్లు

## నేటివి-నాటివి

**నే**టి ఫ్లై ఓవర్లు
నిర్మాణ సమయంలోనే
నేల కూలగా
ఇంజనీరింగ్ ప్రతిభ
నీరుకారిపోతోంది
ఆనాటి సముద్ర సేతువులు
బృహదీశ్వరాలయాలు
కాలం పరీక్షకు నిలిచి
నేటి విజ్ఞానాన్ని
వెక్కిరిస్తున్నాయి!!!

### హంపి

**భా**రతీయ శిల్ప వైభవాన్ని
వెల్లడిస్తుంది నాటి హంపి
భారతీయ క్రీడా వైభవాన్ని
వెల్లడిస్తోంది నేటి 'హంపి'

### ఓటో

**ఉ**పకార వేతనంతో
చదువుకున్నాను
ఉద్యోగంలో చేరాను
ఉపకారం చేస్తున్నట్లు ఇస్తున్న
వేతనంతో బ్రతుకుతున్నాను

### కీర్తి

**మ**హిలో మహోన్నత
మంచు శిఖరాన్ని
అధిరోహించిన
టెన్సింగ్, హిల్లరీల
పాదముద్రలు
మంచు ప్రభావానికి
కరిగిపోయినా
ఎవరెస్ట్ ఎత్తుకి
ఎదిగిన వారి కీర్తి
కరగదు, చెరగదు, తరగదు!

-తాజీప్రసాద్

## రంగుల పెట్టె

అది రంగుల పెట్టె
కదిలిస్తే చాలు
ఎద మీటే లయలు
మది దోచే హొయలు
అన్నీ దర్శనీయాలే
ఆ పెట్టెకేమీ పనిలేదు
పని ఉన్నవాళ్లను చెడగొడుతుంది
పని లేనివాళ్లను ఆదరిస్తుంది
పని చేయబోతే అడ్డగిస్తుంది
ఇప్పుడు ఆ పెట్టే ప్రపంచం
అందులోనే గ్రామాలూ, పట్టణాలూ
అతి ఖరీదైన మహానగరాలూ
ఎన్నెన్నో నజరానాలు
అన్నీ కళ్లముందే
దానికి కావలసింది మనిషి కళ్లే
మెదళ్లు అవసరం లేదు
మెదళ్లకు గతిలేకుండా చేస్తే
కదిలే అవసరం రాకుండా చూస్తే
మనిషి తన మాట వింటాడని
అనుకుంటోంది ఆ పెట్టె
ఆ పెట్టె జోలికి పోనివాళ్లు లేరు
పోనివాళ్లు చింతాక్రాంతాలు కారు
అది పెట్టె కానే కాదు సుమా తేనె తుట్టె
ఎప్పుడూ దాన్ని ఆశ్రయించి ఉంటే ప్రమాదం!
అప్పుడప్పుడు మూస్తేనే ప్రమోదం!!

**-డా॥ అయాచితం నటేశ్వరశర్మ**

ఫీలయ్యారు. సత్యమూర్తికి సినిమా చూడాలనిపించ లేదు.ఆట వదిలేవరకూ పాపనెత్తుకొని బయటేగడిపాడు.

సౌజన్య పిల్లవాడ్ని తీసుకొని బయటికొచ్చింది. ఏడు స్తున్న పాపను అందించాడు. తల్లిదగ్గరకెళ్ళగానే ఏడుపు టక్కున ఆపేసింది.

నడుచుకొంటూ రెస్టారెంటు దాకా వెళ్ళారు. ఇద్దరికీ భోజనం ఆర్డర్ చేశాడు. పిల్లలిద్దరూ అప్పటికే నిద్రలోకి జారుకొన్నారు. బలవంతంగా పెట్టినా తినలేదు.

బయట వర్షం ప్రారంభమైంది. ఆటోలు దొరకడం కష్టంగా వుంది. పాతిక ఇచ్చేదికాస్తా యాభై ఇచ్చి ఇంటికి చేరారు.

పిల్లలిద్దరూ నిద్రపోయారు. చీర మార్చుకొని వచ్చింది. తల్లో పూలు సర్దుకొంటుంటే వెనుక నుంచి వచ్చాడు సత్యమూర్తి.

ఇవాళ నిన్ను చూస్తుంటే మొదటిరోజు జ్ఞాపకం వస్తున్నది. తెల్లచీర కట్టుకొని మల్లెపూలు పెట్టుకొని పాలగ్లాసుతో గదిలోకి అడుగుపెట్టగానే తలుపు గొళ్ళెం పెట్టారు గుర్తుందా. ఇప్పుడాపని నేనే చేస్తున్నానంటూ తలుపులు మూసి మది తలపుల్లో భార్యను బంధించాడు.

భర్త ఇచ్చిన రెండువేలలో చీరకి కొంత డబ్బు కట్టింది. మిగతాది ఖర్చు చేసింది. పాప ఉన్నట్టుండి ఏడుస్తున్నది. ఎంత సముదాయించినా ఏడుపు ఆగడంలేదు. నిన్న పనిమనిషి సీతాలు రాకపోవడంతో వంటింట్లో గిన్నెలన్నీ అలాగే ఉన్నాయి. పని చేసుకోవాలంటే విసుగ్గా వుంది. సత్యమూర్తి ఊర్లో లేడు. రెండు రోజుల దాకా రాడు. పాపకి ఏమైందో అర్థం కాలేదు. అప్పటికపుడు జ్వరం పెరిగింది. ఓరి భగవంతుడా అనుకొంటుంటే సీతాలు వచ్చింది.

''పాపకేమైందమ్మా అంటే ఉన్నట్లుండి జ్వరం ఒకటే ఏడుపు. సమయానికి మీ అయ్యాగారు కూడా ఊళ్ళోలేరు. ఏంచేయాలో అర్థంకావడం లేదు'' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకొంది.

మీరేం బాధపడకండమ్మా ఈ బజారు చివర్లో నాకు తెలిసిన డాక్టరున్నారు పదండి వెళదామంటూ తొందరపెట్టింది. వెనకాముందూ ఆలోచించకుండా

## నిశీథి హృది

నీవు రావన్న
నిజం తెలిసి
నీరవమవుతున్న
నా హృదిలోని వేదన
నిశ్శబ్ద సంద్రమవుతుంటే
నిరీక్షించాను మౌనాన్నై!

**-డా॥ మిట్టా శమంతకమణి**

గబగబా ఇంటికి తాళం హాస్పటల్‌కి వెళ్ళారు.

డాక్టర్ పరీక్ష చేసి వెంటనే ఈ ఇంజక్షన్ కొనుక్కొని రమ్మంటూ రాసిచ్చాడు. పర్సులో యాభై తప్ప మరేం లేవు.

ఆ చీటి ఇటివ్వమంటూ సీతాలు ఎదురు షాపులో కెళ్ళి ఇంజక్షన్ కొని తెచ్చింది. మరేం ఫరవాలేదు సాయంత్రం కల్లా తగ్గిపోతుందంటూ ఇంజక్షన్‌చేసి మరో రెండు రకాల మందులు రాసిచ్చి రేపు ఉదయం తీసుకురమ్మన్నాడు.

ఆ సమయంలో సీతాలు దేవతలా అనిపించింది. భర్త ఊర్లో లేడు. చేతిలో డబ్బుల్లేవు. ఉన్నట్లుండి పాపకి

## మజిలీ

వర్తమానం
చరిత్రలో సంగమించే సమయం
గతంగా మారి
చరిత్ర పుటల్లో పదిలమవుతుంది
కాలచక్రంలో
ఎన్నో కథలు
ఎన్నో వ్యధలు
బాధలు
కష్ట, సుఖాలు
నిక్షిప్తం చేస్తూనే వుంది
పడిన కష్టాలు
పంచుకున్న ఆనందాలు
మన మదిలో
పదిల పరచుకుంటూనే...
రేపటి ఆశలు
చేతులు చాపుతుంటే
ఎదురు చూపులతో
భవితపు స్వాగతాలు
భ్రమర విహారంలో
విరామం దొరుకుతుందా?
ఎక్కడ మజిలీ!?

-యం. లక్ష్మణరాజు

## మరో మండే సూర్యుడు

అతను
బ్రతికినన్నాళ్ళూ
జ్వాలాముకి!
చనిపోయేక కూడా
జ్వాలాముఖే!!

- డి. హెచ్.సంతోషి

ఇలా జరగడంతో డీలాపడింది. "సీతాలు నువ్వు నిజంగా సమయానికి ఆదుకోకపోతే నా పరిస్థితి ఏమయ్యేది. పాపని వెంటనే హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళకపోతే ఏమై ఉండేదో, అయ్యగారు రాగానే నీ డబ్బు ఇప్పించేస్తాను"

"భలే అమ్మగారండీ మీరు. అంత తొందరే మొచ్చింది. మీరేమన్నా పారిపోతారా ఏమిటి? నా దగ్గర డబ్బులున్నాయి గాబట్టి ఖర్చుపెట్టాను. నిన్న పనిలోకి రాలేదని చివాట్లు పెడతారేమో అనుకున్నాను. నిన్న మా పెళ్ళయిన రోజమ్మా. రిక్షా తొక్కి దాచుకొన్న డబ్బులు రెండొందలు చీరకొనుక్కోమని ఇచ్చాడు మా ఆయన. ఉన్న చీరలు చాల్లే, ఏదైనా అవసరానికి ఉపయోగపడతాయని వాటినట్లా దాచాను. ఎప్పుడు ఏ అవసరం వస్తుందో ఎవరికి తెలుసు. అందుకే నేను ముందు జాగ్రత్త పడతాను"

"మీరు కూడా పెళ్ళిరోజు చేసుకొంటారటే సీతాలూ అంది. సంవత్సరానికో మాటు వచ్చేది ఎవరు మరిచి పోతారమ్మా. ఉన్నోళ్ళు గొప్పగా చేసుకొంటారు. మాకు అవన్నీ అక్కర్లేదమ్మా. మా ఆయనకిష్టమైన చేపల పులుసు చేస్తాను. సాయంత్రం ఇద్దరం కలసి నేల టికెట్టుకి సినిమాకెళతాం. ఆడు నన్ను ప్రేమగా చూసుకొంటాడు. అంతేచాలు. నాకిష్టమని జిలేబి కొనితెచ్చాడు. అంతకంటే ఏంకావాలండి"

సీతాలు పెళ్ళిరోజు గుర్తుచేసుకొని, అనవసరంగా అంత డబ్బు చీరకోసం, సినిమాలకి హోటల్‌కి ఖర్చు పెట్టకపోతే ఈరోజు సీతాలు సాయం చేయకపోయినా తన దగ్గర డబ్బు మిగిలేదనుకొంది.

పెళ్ళిరోజంటే ఖరీదైన ఆడంబరాలు కాదు. భర్త నుంచి పొందే అభిమానం ప్రేమ చాలని, సీతాలు చాటిచెప్పినట్లనిపించింది సౌజన్యకు, సీతాలు పెళ్ళిరోజు సౌజన్యలో మార్పుకు కారణం. ■